క్లుప్తంగా

చెంగాళమ్మ పరమేశ్వరి సేవలో ఏపీ హైకోర్టు జడ్జి



జడ్జిని సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

సూళ్లూరుపేట : ఏపీ హైకోర్టు జడ్జి ఏవీ రవీంద్రబాబు శనివారం కుటుంబ సమేతంగా చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో అర్వభూమి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట కోర్టు జడ్జిలు ఎస్.అనీల్‌కుమార్, ఎస్.అనూష, తహసీల్దార్ కస్నంబాకం రవికుమార్, ఎస్‌ఐ బ్రహ్మనాయుడు, ఆలయ పాలక మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్‌కుమార్, కర్లపూడి సురేష్‌బాబు, మన్నెముద్దు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

చేనేతల అభ్యున్నతికి కృషి



జానకిరామయ్యను అభినందిస్తున్న పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

వెంకటగిరి(సైదాపురం) : చేనేత కార్మికులను అభ్యున్నతికి కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాడా జానకిరామయ్య తెలిపారు. ఆయనను శనివారం రాష్ట్ర పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీరామ్ నాగేశ్వరరావు, నేతలు సుబ్రమణ్యం, రమణయ్య, మాడా మస్తాన్, లక్ష్మణ్, శ్రీనివాసులు, జానపాటి కిరణ్‌కుమార్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొలం బాట



చిల్లకూరు : రామారెడ్డిపాళెంలో వరినాట్లు వేస్తున్న విద్యార్థులు

చిల్లకూరు : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పొలం బాట పట్టారు. పొలంలో వరినాట్లు వేశారు. కొన్ని పాఠశాలల యాజమాన్యం ఆయా గ్రామాలకు చెందిన ఉత్తమ రైతులను ఘనంగా సత్కరించారు. చింతవరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రామారెడ్డిపాళెంలో పొలం బాట పట్టారు. అలాగే రేస్ స్కూల్ విద్యార్థులు వరినాట్లు వేశారు. పారిచెర్లవారిపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ రైతు శేషురెడ్డిని సత్కరించారు.

ముగిసిన ఫుట్‌బాల్ శిక్షణ



శిక్షణ పూర్తి చేసుకున్న ఫుట్‌బాల్ జట్టుతో అధ్యాపకులు

గూడూరు రూరల్ : ఉమ్మడి నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ జట్టుకు ఇస్తున్న శిక్షణ శనివారం ముగిసినట్టు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. గూడూరులోని ఎస్కే ఆర్ కళాశాలలో ముగింపు సమావేశం నిర్వహించారు. ప్రధాన శిక్షకులు నారాయణరాజు మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొనే జట్టుకు ఈ నెల 19 నుంచి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. జట్టులోని క్రీడాకారులు ఈ నెల 26న చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ టోర్నమెంటులో పాల్గొంటారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ పూర్వ విద్యార్థులు

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శనివారం 1994–98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి చేశారు. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఎన్‌బీకేఆర్‌లో నేర్చుకున్న క్రమశిక్షణ, విజ్ఞానం తమను జీవితంలో ఉన్నత స్థితిలో నిలిచేలా చేశాయని పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమ గురువులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిట్టమూరు: విద్యార్థుల ర్యాలీ, రాపూరులో ఆడుదాం ఆంధ్రా ర్యాలీలో అధికారులు, చిల్లకూరు : ర్యాలీ చేస్తున్న అధికారులు, విద్యార్థులు, గూడూరు రూరల్ : ఆడుదాం ఆంధ్రా ర్యాలీలో పాల్గొన్న అధికారులు









ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ప్రోత్సాహం

సూళ్లూరుపేట : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అమలుచేస్తోందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఆడి ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఊరూరా క్రీడా సంబరాలు చేస్తున్నామన్నారు. ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా యువతలో క్రీడా స్ఫూర్తిని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఆడుదాం ఆంధ్రాలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాండ్మింటన్‌తో పాటు టెన్నికాయిట్, యోగా, మారథాన్ తదితర క్రీడా పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిని సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు పముజుల విజయలక్ష్మి, సన్నారెడ్డి సౌజన్య, ఉమ్మిటి రమ్య, నాయకులు జెట్టి వేణుయాదవ్, మందా దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్‌లో..

గూడూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కోని వెంకటేశ్వరరావు, గేమ్స్ కన్వీనర్ పీడీ శివకుమార్ కోరారు. వారు శనివారం విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి(సైదాపురం) : ఆడుదాం ఆంధ్రాను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ టి.తనూజారెడ్డి తెలిపారు. పట్టణంలోని విశ్వోదయ కళాశాల క్రీడా ప్రాంగణం నుంచి ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.



సూళ్లూరుపేట: వాలీబాల్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సైదాపురంలో..

సైదాపురం: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన శనివారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఎంఈవోలు, పీఈటీలు, సచివాలయం సిబ్బందితో సమీక్షించారు. ఎంఈవో దయాకర్ పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య పిలుపునిచ్చారు. చిట్టమూరులో శనివారం ఆడు దాం ఆంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈవోపీఆర్డీ మనోహర్ గౌడ్, టీచర్ భరత్ మహీపతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేద్దామని ఎంపీడీవో వెంకటసూర్యసాయి పిలుపునిచ్చారు. మండలంలోని వరగలి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు.

దక్కిలిలో..

దక్కిలి: ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ జి.రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. దక్కిలిలో శనివారం ఆడుదాం ఆంధ్రాపై అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు ర్యాలీ చేశారు. ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎంఈవో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ అనూరాధ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దామని జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి తెలిపారు. రాపూరులో శనివారం వైఎస్సార్ సీపీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, విద్యార్థులు, వలంటీర్లతో ర్యాలీ నిర్వహించారు. నేతలు శశిరెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, నారసింహారెడ్డి, కలపాటి మధుసూదరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, లీలా మోహన్‌రెడ్డి, వరబాబు, ఎంపీడీవో అప్పాజీ, సర్పంచ్ జయమ్మ, పీడీలు విజయకుమారి, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.



వెంకటగిరి: ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసులురెడ్డి, తనూజ



దక్కిలి: ఆడుదాం ఆంధ్రా ర్యాలీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

బాలాయపల్లి(దక్కిలి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని గూడూరు డీఎల్‌పీవో వెంకటరమణ తెలిపారు. మండలంలోని నిడిగల్లు హైస్కూల్‌లో శనివారం ఆడుదాం ఆంధ్రాపై అవగాహన కల్పించారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

సూళ్లూరుపేట: ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల రీజనల్ స్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ పోటీల్లో సూళ్లూరుపేట గోకులకృష్ణ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వారు కబడ్డీ, షాట్ పుట్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన పోటీల్లో గోకులకృష్ణ విద్యార్థులు వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా ఆడుతారని స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇన్‌చార్జి జీ శశికళ తెలిపారు. వారిని కళాశాల యజమాని జీ బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ ముచ్చకాల సురేష్, ఏవో గుర్రం మనోహర్, పీడీ కేఎస్‌డీ ప్రసాద్, జీ అశోక్ అభినందించారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

బాలాయపల్లి(దక్కిలి) : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి రావి దేవికాచౌదరి తెలిపారు. బాలాయపల్లి సచివాలయం పరిధిలోని యాచవరం, బాలాయపల్లి, రామాపురం, చుట్టి గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు 21 మందికి శనివారం వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. అనంతరం దేవికా చౌదరి తన సొంత నిధులతో 21 మందికి ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఎంపీడీవో ప్రమీలారాణి, వెంకటగిరి ఐసీడీఎస్ సీడీపీవో శంషాద్‌బేగం, సూపర్‌వైజర్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి లీలావతి పాల్గొన్నారు.



పోషణ కిట్లు, చీరలు అందజేస్తున్న దేవికా చౌదరి

పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

వెంకటగిరి రూరల్ : రైతులు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు, ఆదాయం సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.గోవిందరాజులు తెలిపారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంటల సాగు సమయం, మందుల పిచికారీ విధానంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. పారావోలు పశువైద్యాధికారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు సంక్రమించే వ్యాధులు, నివారణపై రైతులకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు పి.నాగార్జునరెడ్డి, విజయ శ్రీ రాజీవన, శ్రీనివాస సర్వీసు ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రగతిలో ఫుడ్ ఫెస్టివల్

కోట: కోటలోని శ్రీప్రగతి విద్యానికేతన్ స్కూల్‌లో శనివారం మ్యాక్‌స్పీడ్ హాలో ఇంగ్లిష్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫియస్టా కార్యక్రమం చేపట్టారు. ఇందులో బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రుణ ధాన్యం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కరస్పాండెంట్ పసుపులేటి కిషోర్ , మ్యాక్ స్పీడ్ సంస్థ ప్రతినిధులు వినోద్, మధు, ధనలక్ష్మి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని 14వ వార్డు బొక్కల మిట్ట ప్రాంతానికి చెందిన చేనేత కార్మికుడు కొండయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఆరి శంకరయ్య అక్కడికి చేరుకుని కొండయ్య అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు. వైఎస్సార్ సీపీ నేతలు రమణమ్మ, శ్రీనయ్య, కొండూరు రత్నంరాజు, గోపాల్, శ్రీహరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్‌వీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత నక్కా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొండయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దొరవారిసత్రం : మండలంలోని శ్రీధనమల్లి గ్రామ సమీపంలోని పరబ్రహ్మ ఆశ్రమంలోని 50 మంది వృద్ధులకు శనివారం గీతా జయంతిని పురస్కరించుకుని శ్రీకృష్ణా ఫౌండేషన్ ప్రతినిధులు దుప్పట్లు పంపిణీ చేశారు. సభ్యులు సుందరయ్యస్వామి, నాగరాజు, విజయ, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలో భిక్షాటన చేసే వారికి దివ్యాంగుల సంస్థ (రెడ్) సభ్యులు శనివారం ఉదయం అల్పాహారం అందజేశారు. షకీర్, సాజన్ కుమారుడు అబ్దుల్ రెహ్మాన్ పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందజేసినట్టు పేర్కొన్నారు. శ్రీనివాసాచారి, కోబాకు గణేష్, ఎస్కే కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

హిటాచీ స్వాధీనం

సైదాపురం: మండలంలోని పెరుమాళ్లపాడు అటవీ ప్రాంతంలో తెల్లరాయిని తవ్వుతున్న హిటాచీని నెల్లూరు రేంజర్ మాల్యాద్రి స్వాధీనం చేసుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఆయన తమ సిబ్బందితో తనిఖీలు చేశారు. తెల్లరాయిని తవ్వుతున్న హిటాచీని స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది అమీనయ్య, రవిశేఖర్, గిరిజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

హకీ విజేత గూడూరు లయన్స్ జట్టు

గూడూరు రూరల్ : క్రిస్మస్‌ను పురస్కరించుకుని శనివారం గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఒక్క రోజు హాకీ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను హాకీ కోచ్ దీపక్‌ఆకాష్ పర్యవేక్షించారు. ఫైనల్‌లో గూడూరు లయన్స్, గూడూరు టైగర్ జట్లు పోటీ పడ్డాయి. గూడూరు టైగర్ జట్టుపై గూడూరు లయన్స్ జట్టు విజయం సాధించింది. ఆరు జట్ల కెప్టెన్లు మస్తాన్, ప్రావన్, ధనుంజయ్, సాయిరాం సింగ్, నారాయణరావు, సుధాకర్, సీనియర్ క్రీడాకారులు అయ్యప్ప, చందు, రూపేష్ పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రభుత్వ అండ

సైదాపురం: పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని నెల్లూరు డివిజనల్ పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి తెలిపారు. ఆమె శనివారం సైదాపురంలోని పశువైద్యశాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. జనవరి 2 నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. 1962కి కాల్ చేసిన వెంటనే సంచార పశువైద్యశాల ఇంటి వద్దకే వచ్చి పశువులకు సేవలు అందిస్తుందని వివరించారు.

సర్వపాపహరణం.. ఉత్తర ద్వార దర్శనం

- భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీవారు
- భక్తులతో కిటకిటలాడిన పెంచలకోన

రాపూరు: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిల నరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. ఉదయం అభిషేకం, పూలంగి సేవ చేశారు. స్వామివారి నిత్యకల్యాణ మండపంలో 7 ఉత్తర ద్వారాలు ఏర్పాటుచేసి అందులో బంగారు గరుడ వాహనంపై పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. 10.30 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారి బంగారు గరుడ వానం ప్రక్కనే గోదాదేవిని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు, ఆస్థానం చేశారు. అనంతరం స్వామి బంగారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. గోనుపల్లిలోని పెంచలనరసింహస్వామి గరుడ వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే రాపూరు సమీపంలోని మద్దెలమడుగు వద్ద ఉన్న శ్రీమహావిష్ణువు, అయ్యప్పస్వామి ఆలయాల్లో ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

చిట్టమూరులో..

చిట్టమూరు : మండలంలోని ఆరూరులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం స్వామి వారికి పల్లకి సేవ చేశారు. తంబుగారిపాళెంలోని వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు.

సైదాపురంలో..

సైదాపురం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం కృష్ణారెడ్డిపల్లి సమీపంలో ఉన్న వైకుంఠపురంలో ఉన్న మహావిష్ణువుకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని విశేషంగా అలంకరించి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు. సుదర్శన హోమం చేశారు. అత్యంత వైభవంగా శాంతి కల్యాణం నిర్వహించారు. అన్నదానం చేశారు.

దక్కిలిలో..

దక్కిలి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెలుగొండల కింద వెలసిన యోగ లక్ష్మీనరసింహస్వామి, దక్కిలిలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.





వెంకటగిరి రూరల్ : వెంకటేశ్వరస్వామి గరుడోత్సవం, గరుడోత్సవంలో కేరళ వాయిద్యాలు వాయిస్తున్న కళాకారులు

పెళ్లకూరులో..

పెళ్లకూరు: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పెళ్లకూరులోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో మాజీ సర్పంచ్ రమణారెడ్డి, చాగణం ట్రస్ట్ ప్రతినిధి హృషీకేశవరావు ఆధ్వర్యంలో పూజలు చేశారు. చిల్లకూరు వడ్డిపాళెంలోని రాజమాతాదేవికి అభిషేకాలు చేశారు. పలువురు స్వర్ణముఖినదిలో స్నానం ఆచరించి పార్వతీ పరమేశ్వరులకు పూజలు చేశారు.

కోటలో..

కోట: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోట పట్టణంలోని శ్రీవైకుంఠ రాజస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠ రాజస్వామికి విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గూడలిలోని జనార్ధన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకటగిరి రూరల్‌లో..

వెంకటగిరి రూరల్ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వెంకటగిరిలోని కర్ణకమ్మ వీధిలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలో తిరుప్పావై సేవ, వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అనంతరం గరుడోత్సవాన్ని కనుల పండువగా చేపట్టారు. పాతకోటలోని శ్రీదేవి, భూదేవి సమేత వరద రాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తూర్పువీధిలో వెంకటేశ్వరస్వామి, కలివేలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుని పులకించారు. వేళ్లపాళెంలోని వైషాణవాలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చింతవరంలోని చెన్న కేశవస్వామి, కలవకొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యరటపల్లి జానకి రామిరెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. వరగలిలోని కోదండరామస్వామి, ఏరూరులోని చెన్న కేశవస్వామి ఆలయాలలో వేకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: నాయుడుపేటలోని టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న తుమ్మూరు కరిమాణిక్య స్వామి, తిమ్మాజి కండ్రిగలో అభయానుగ్రహ వెంకటేశ్వరస్వామి, చంద్రబాబుకాలనీలో కల్యాణ వెంకటేశ్వర స్వామి, చాకలి కాలనీలోని వ్యూహా లక్ష్మి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ముక్కోటి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

అళఘునాథ స్వామి ఆలయంలో..

గూడూరు రూరల్ : పట్టణంలోని వెంకటేశ్వరస్వామి, అళఘనాథస్వామి, చెన్న కేశవస్వామి ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వార్లను ఉత్తర ద్వారం గుండా వెళ్లి దర్శించుకున్నారు. అళఘునాథస్వామి గరుడ వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇచ్చారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని మద్వెంకట రామమూర్తులు, రుక్మిణీ సమేత పాండు రంగస్వామి, షార్ బస్టాండ్ సెంటర్‌లోని లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో స్వామి వారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.







రాపూరు: పెంచలకోనలో ఏర్పాటు చేసిన 7 ఉత్తర ద్వారాలు, చిల్లకూరు : చింతవరంలో చెన్న కేశవస్వామి గ్రామోత్సవం, పెళ్లకూరు చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు